# ఆదివారం

## భమిడిపాటి రామగోపాలం

మహాకవి ప్రవచించారు. వారానికి రెండాదివారాలూ, నెలకి నాలుగు ఫస్టు తారీకులూ ఉంటే బావుంటుందని. ఆ మధ్య ఒక ముఖ్యమంత్రిగారు నెలకి నాలుగు ఫస్టు తారీకులు ఇవ్వలేకపోయినా వారానికి రెండాదివారా లిద్దామని కొన్నాళ్ళు ప్రయోగాత్మకంగా ప్రయత్నించారు కాని, ఆ పద్ధతి ఎన్నాళ్ళో కొనసాగలేదు. ఆయన కూడా మళ్ళీ ఎలెక్షన్ల వరకు కొనసాగలేదు. ఆ విధంగా 'గ్రహ'పాటు వల్ల ఏర్పడిన ఒక్క ఆదివారమే ప్రతి వారం వస్తూంది. అలా దఖలు పడ్డ ఒక్కాదివారాన్నీ సద్వినియోగం చేసుకుందామని వారం వారం అనుకోడమే.

చెయ్యవలసిన పన్లు లిస్టులా రాసుకున్నాం ఇంటావిడా, నేనూను. ఇంటావిడంటే ఇంటిగలావిడ కాదు. మా ఆవిడే సాక్షాత్తూన్నూ. పేదవాడికి పెళ్ళామే భార్య అన్నట్టు—ఆవిడే మా ఇంటావిడ, ఆవిడే మా వంటావిడ. అయితే ఆవిడ అందరి వం—టావిడా కాదు.

ఇంటి వాడికి పట్లు దులపడం లాగే బండివాడికి దుమ్ము దులపడం తప్పని సరి కదా. బండివాడంటే "హోరోరి బండివాడా, ఒగలమారి బండివాడా" అన్న పాటలో వాడు కాదు. సిటీ బస్సుల కోసం నిలబడలేక, సిటీబస్సుల లోపల నిలబడలేక, రిక్షా వాళ్ళతో బేరాలాడలేక ఆ మధ్య ఒక మోటార్ సైకిల్ కొన్నాను. మోపెడ్ అంటారుట దాన్ని. అసలు ఖరీదు గిరాకిని బట్టి ఏర్పడ్డ నిరీక్షణ తప్పించుకున్నందుకు ప్రీమియం అనబడే ప్రత్యేక రుసుము, సీటు మీద కవరు, వెనక సీటు, బాక్సు, దాన్ని పట్టుకోడానికి స్టీలు గొట్టాల కేసు, వూళ్ళో రోడ్లంటూ ఎక్కడా లేకపోయినా "రోడ్డు టాక్సు" ఇన్సూరెన్సు — అన్నీ కలిపి ఆ మోపెడే తడిసి మోపెడై తల భారమైందనుకోండి. అయినా ఆ విధంగా మొత్తానికి నేనూ ఒక బండివాణ్ణయ్యాను.

ఇల్లూ బండీ శుభ్రం చేసుకోడం, పుస్తకాలూ అసంపూర్తి రచనలూ సర్దడం ఇవి ముఖ్యంగా అనుకున్న పన్లు. మొన్న ఒక శిష్యుడు తారసపడి "గురువుగారూ! మీవి కొన్ని అసంపూర్తి రచనలు నాకివ్వాలండోయ్" అన్నాడు. "ఏం నువ్వు పూర్తి చేస్తావా" అని అడిగాను. "లేదండీ—మీ తదనంతరం వాటిని రకరకాల పత్రికలకిచ్చి మీ స్మృతులను పాఠకలోకంలో స్థాపించడానికి" అన్నాడు. అతనికి ఆ అవకాశం ఇవ్వకుండా నేనే వాటిని పూర్తి చెయ్యాలని ఆ రోజే సంకల్పించాను.

ఈ రెండు పన్లు పొద్దుటికి సరిపోతాయి. అయ్యాక మధ్యాహ్నం భోజనం కానిచ్చి, కాసేపు కునుకుతీసి మధ్యాహ్నం పూట మా అబ్బాయి నాలుగు రోజుల్నుంచీ అడుగుతున్న లెక్కలు, పాఠాలు చెప్పడానికి నిశ్చయించుకున్నాను.

జాబితా తయారైంది. బయటి నుంచి "సార్" అని పిలుపూ, తలుపు టకటకా.

ఇద్దరొచ్చారు.

ఇద్దరూ అపరిచితులే, నాకు.

"నమస్కారం! మేం నారాయణపురం నుంచొచ్చామండి."

కూర్చోమన్నాను.

కూర్చున్నారు.

"ఈయన రాఘవ అండి. నాచి కళా పరిషత్తు కార్యదర్శండి" అన్నాడు అందులో ఒకాయన.

"మీరు ప్రోనాచా, యాంటీ నాచా, అది చెప్పండి ముందు" అన్నాను.

"అబ్బే— అది కాదండీ —" అన్నాడు రాఘవ అన్నాయన.

"అంటే — నాచిఫికేషన్ మీద గిరీశం గారు లెక్చర్లివ్వడంవరకూ నేనూ ఎరుగుదు ననుకోండి. కాని, ఏకాయెకి నాచికళా పరిషత్తే స్థాపిస్తారని వూహించలే దెన్నడూను. పైగా కార్యదర్శి కదా మీరు. ధన్యులు!" అన్నాను.

"క్షమించాలి, సార్. నాచి కళా పరిషత్తంటే మీ రనుకునే లాంటిది కాదండి. నారాయణపురం చిత్ర కళా పరిషత్తండి. రాఘవ అంటే ఈయన రావూరి ఘటోత్కచ వర్మగారండి. మా అధ్యక్షులు అత్యాశ గారండి. అంటే అనిపిండి త్యాగరాయశర్మ గారండి. ఆలాగే



మా కోశాధికారి విరాళ. అంటే నిష్మ రాజేశ్వరశర్మగారండీ. నేను ఉపాధ్యక్షుణ్ణండి ఈ చిత్ర కళాపరిషత్తుకు. నా పేరు పికాసో అండి'' అని వివరణ..

''పికాసో అంటే మీ రేనా?'' అని చెయ్యి జాపి ఆయనకి షెక్హాం డివ్వబోయాను. ఆయన పరస్త్రీ లాగా చెయ్యి వెనక్కి లాగేసుకున్నాడు. ''మీ బొమ్మలు నేను చాలా చూశానండి. ఎ ఉమన్స్ టాంప్ అన్న దాని రెప్లికా ఒకటుందికూడా నా దగ్గిర!'' అని లేచి ఆయన దాచేసుకుంటున్న చేతి కోసం మళ్ళీ ప్రయత్నించాను.

ఆ ''పూపు''కి ఆయన తట్టుకోలేకపోయినాడు. నెత్తీ నోరూ కొట్టుకున్నాడు. ''అయ్యో, అతను వేరండీ, బాబూ. నేను బొమ్మలు వేస్తాను గానండీ, నా పేరూ పికాసోవే గానండీ, అసలు పేరు పిళ్ళా కామేశ్వర సోమయాజులండి. క్షమించాలండి...''

ఆ దెబ్బ నుంచి కోలుకోడానికి నాకు కాఫీ అవసర మొచ్చింది. అందుచేత మా ఆవిడకి సిఫార్సు చేసి వాళ్ళిద్దరికీ కూడా ఇప్పించాను.

వచ్చే నెల ఇరవయ్యో తారీకు నుంచి ఇరవైయ్యో తారీకు వరకు వరసగా ఐదు రోజులపాటు మా వూళ్ళో నిర్వహించబోయే అఖిల భారత అంతర్రాష్ట్రీయ చిత్ర విచిత్రకళా పరిషత్పోటీ ఘటన ప్రదర్శనలో వారి కళాపరిషత్తు వారివి పద్దెనిమిది తైల వర్ణ, జలవర్ణ, దారు, నకేత్యాది చిత్రాలను చేర్చారట. వాటన్నిటిని రెండు మూడు రోజులు ముందుగా చేరేటట్లు నాకు పంపిస్తారట. వాటిని ఒక క్రపని వాని సహాయంతో ఫ్రేములు కట్టించి ప్రదర్శన యోగ్యంగా తయారు చేయించి, ప్రదర్శనా కాలంలో, ప్రదర్శన వేళల్లో, తదితర సమయాల్లో వాటి నెవరూ తస్కరించకుండా చూడాలట. వీలైతే ఎవరైనా (కొని) సత్కరించేటట్టున్నా చూడాలట.

ఆ విధంగా ''ప్రార్థిస్తూ'' వాళ్ళిద్దరూ ఒక గంట సేపు ప్రోనాచి (కళాపరిషత్) గా మాట్లాడి నా చేత ఔననిపించుకుని వెళ్ళారు.

వాళ్ళ వెనకాల తలుపు గడియ పెట్టుకు వచ్చాను—మా ఆవిడ పిల్లలకి చేస్తున్న పురమాయింపులు.

''ఒరే, పెద్దాడా, చిన్నాడా! నాన్నగారివాళ ఇల్లంతా పట్లు దులుపుతారు. మీ రిద్దరూ సిద్ధంగా ఉండాలి'' అంటూంది.

''అంటే మా ఇద్దరికీ పట్లు దులుపుతారా?'' అన్నాడు చిన్నవాడు.

''ఏడిశావులే కానీ, నువ్వు రేడియో తుడిచే ఫ్లానెల్ గుడ్డ ఎక్కడుందో వెతికి పట్రా. ఒరే, పెద్దాడా, నువ్వు గెడకర్ర చివర్ని చీపురు కట్ట కట్టు. తెలిసిందా! ?''

''సరేకాని, అమ్మా! ఇవన్నీ వెతికీ, చేసీ అందించడం కన్నా పట్లు దులపడమే సులువు'' అన్నాడు పెద్దవాడు.

''అంకుల్ పాడ్జర్ హాంగ్స్ ద పిక్చర్ అని మా పుస్తకంలో ఒక కథుందమ్మా. అందులోనేం, పాడ్జర్ అనే అతను గోడకి పటం వేలాడ గట్టాలని తల పెట్టి, ఇంట్లో అందరికీ వూపిరి సలపనంత పని అప్పజెప్పి, చివరికి పెద్ద గందరగోళం సృష్టిస్తాడు..అందుచేత..'' అన్నాడు చిన్నాడు.

''ఇవన్నీ మీరు అందిస్తే ఇల్లంతా మేమే క్లీన్ చేస్తామమ్మా'' అన్నాడు పెద్దవాడు.

''నోర్మయ్! నోటి కెంతొస్తే అంతా అనేయడమే!'' అని మా ఆవిడ చిన్న చప్పుడేదో చేసింది, వాడి నెత్తిమీద. కాని ఆ శబ్దం వినపడ లేదు. వీధిలోంచి ఏదో సరికొత్త సినీమా పాట బొయ్యమని వినిపించ సాగింది. ''అదేమిట్రా ఆ గోల? రోడ్డుమీద చూసి రండి, ఆ వూరేగింపు ఏమిటోను?'' అని నేను రంగంలో దిగగా, కుర్రాళ్ళిద్దరూ చకచకా మాయమై పోయారు.


వాళ్ళిద్దరూ డాబా మీది కెక్కి, చూసి, దిగి వచ్చేసరికి వీధి తలుపు మళ్ళీ టకటక మన్నట్టు లీలగా వినిపించింది. ''వూరేగింపు కాదు, నాన్న గారూ'' అని ఒకడూ, ''అసలు అదేమీ ఆరుబైట నాటకం కాదండి''అని ఒకడూ చెప్పడం, నేను ఆ మాటలు వింటూ తలుపు తెరిచేసరికి ఎదురింటాయన ప్రత్యక్ష మవడం జరిగింది.

వాళ్ళ ఇల్లు మా కెలాగూ ఎదురే కాని వాళ్ళ ఆఫీసు కూడా మా ఆఫీసు కెదురుగానేఉంటుంది.అందచేత ఎదురూ బొదురూ రోజూ తప్పదు. ఈ పరిస్థితి ఎదిరించే దెప్పుడా అని ఎదురు చూడ్డమే మిగిలింది.

'రండి, రండి ఏంటి విశేషం' అని పలకరించి ఆహ్వానించాను.

ఆయనా అందుకే వచ్చాట్ట 'అదేనండీ—మేం ఈ మధ్య స్టీరియో సెట్టొకటి కొన్నాం. సెలవు రోజు కదా, వో సారి మా ఇంటి కొచ్చి వింటారని ఆహ్వానించడానికొచ్చాను!''

''వాళ్ళనే మనింటి కొచ్చి వినమనునాన్నా!'' అంది మా పాపాయి, నా చెవిలో



## చేతి పనిని ఒకదానిని నేర్చుకొనుము రేడియో అండ్ టెలివిషన్ శిక్షణ

మవుఖికముగాను, తపాలుద్వారాను అన్ని రకములైన రేడియో, టెలివిషన్. టేప్ రికార్డర్, ఆంప్లిఫయరులను మంచి పద్ధతిలో మరమ్మతు చేయుటకును, కూర్చుటకును శిక్షణ ఇచ్చుచున్నాము.

ఏర్ కండిషనర్ అండ్ రెఫ్రిజిరేటరు.

శిక్షణ : మవుఖికముగాను, తపాలు ద్వారాను అన్ని రకములైన ఏర్ కండిషనర్, రెఫ్రిజిరేటరు, వాటరు కూలర్, డీప్ఫ్రీసర్, కాంబినేషన్ కూలర్, పేకేజు యూనిట్ సెంట్రల్ ప్లాంట్, సేఫ్టీ ఐస్క్రీం మొదలగు మిషన్‌లను మరమ్మతు చేయుటకు శిక్షణ ఇచ్చుచున్నాము.

మోటారు రీ వైండింగ్ అండ్ హవుస్ వైరింగ్ శిక్షణ.

అన్ని రకములైన టేబిల్‌ఫ్యాన్, సీలింగ్ ఫేన్, సింగిల్ పేస్, 3 పేస్ మోటారులను అన్యుల సహాయము లేక వైండింగ్ చేసి యంత్రింప జేయుటకును, ఆటోమేటిక్ స్టార్టర్, సెమి ఆటోమేటిక్ స్టార్టర్, రివర్స్ డ్రైవ్ స్టార్టర్, స్లిప్‌రింగ్ స్టార్టర్ లాంటి ఎలక్ట్రిక్ పరికరములను మరమ్మతు చేయుటకును, ట్రాన్స్‌ఫార్మర్ వైండింగ్ చోక్ వైండింగ్ నేర్పించుచున్నాము. హవుస్ అంత్ వైరింగ్ కోర్సు ఉన్నది. తపాలు ద్వారాను నేర్చుకొనవచ్చును. వెల్డర్, ఫిట్టర్, టర్నర్, కార్ మెకానిక్, ప్లంబర్, కార్‌పెంటర్, టైలరింగ్ మొదలగు కోర్సులును, హాస్టల్ వసతి కూడా ఉన్నది.

వివరములకు 35 పైసల స్టాంపు పంపవలెను.

ప్రిన్సిపాలు వి. గోవిందస్వామి

రచించిన టెక్నికల్ పుస్తకములు

1. రేడియో మెకానిజం అండ్ రిపేరింగ్ (తమిళనాడు సర్కారు వారిచే బహుమతి పొందినది)
2. ట్రాన్సిస్టరు మెకానిజం అండ్ రిపేరింగ్.
3. టెలివిషన్ మెకానిజం అండ్ రిపేరింగ్.
4. ఆంప్లిఫయరు మెకానిజం అండ్ రిపేరింగ్.
5. రెఫ్రిజిరేషన్, ఏర్ కండిషనర్ మెకానిజం అండ్ రిపేరింగ్.
6. మోటారు రీ వైండింగ్.
7. టేప్ రికార్డర్ మెకానిజం అండ్ రిపేరింగ్.

పై పుస్తకములను చదివి అన్యుల సహాయము లేక రిపేరులను సరి చేయవచ్చును. ధర వివరములకు వ్రాయుము.

వి. పి. పి. లేదు.

**GEMINI INSTITUTE OF ENGINEERING TECHNOLOGY,**

**13, UMPHERSON STREET, MADRAS-600 001.**

నోరెట్టి.

''ఎందుకండీ? ఇక్కడికి బానే విన బడుతోందిగా!'' అని ఎలాగో ఆయన్ని సంపించి మా పాపాయి నెత్తిమీద ఒక్క టిచ్చుకున్నాను.

''వల్మీకిగా రాస్తున్నారు.వ్నాన్నారా అన్నాడు మా పెద్దవాడు—ఎక్కణ్ణుంచి రాసేడో, ఎలా చూసేడో.

వాల్మీకి అన్నది కోటేశ్వరరావుగారికి మావా ళ్ళిచ్చిన బిరుదు. శ్లోకాలు రాయడు. వాల్మీకి అంటే ''అపర' వాల్మీకి అని ధ్వని, ''అపర'' అంటే రామాయణం రచించిన తరవాత కానటువంటి అని — అనగా పూర్వ'' అని సంజాయిషీ వివరణ, తాత్పర్యం, వ్యాఖ్యానం. ఈ బిరుదు ఎందుకిచ్చా రయ్యా అంటే—శ్రీ కోటేశ్వరరావు గారు, నాలుగు రోడ్ల జంక్షన్లు, పార్కులు, కొత్త పిక్చర్ రిలీజు అయిన సినిమా హాళ్ళ గేట్లు మొదలైనచోట్ల మాటు వేసి తనకు నదరుగా కనబడిన వ్యక్తిని దొరకబుచ్చుకుని ( అలనాటి తొలి జీవిత వాల్మీకి వలె చేత దుడ్డుకర్ర లేకున్నను) వో అరగంటో, గంటో చావ బాది వదుల్తాడని. అందుచేత పార్కులకు సినిమాలకువెళ్ళేటప్పుడుమతగు జాగ్రత్తలు తీసుకోడం, నాలుగురోడ్ల జంక్షన్లలో బస్సుకోసం కూడా నిలబడక పోవడం సాగిస్తూ, శాపవశాన అతను దూరంగా కనబడగానే సత్రుమని పక్కసందులోకో, లేక వన్వే ట్రాఫిక్ నిబంధన లేకపోతే సరాసరి వెనక్కి తిరిగో పారిపోవడం మా మిత్ర బృందంలో ఎక్కువ మందికి అలవాటు.

ఇవాళ సదరు కోటేశ్వరరావు ఇంటికే వచ్చేస్తున్నాడంటే — విశ్వామిత్రుడు వస్తున్నాడని విన్నప్పుడు హరిశ్చంద్రుడికో వశిష్ఠుడికో కలిగిన భయం లాంటిది కలిగింది నాకు.

''కూర్చోపెట్టు'' అని గెడ్డం, స్నానం చేసుకోడానికి లోపలికెడుతూ— ''రాత్రిదిమినప చోవి మిగిలింది గావును కాసిని అట్లు తగలెయ్'' అని మా ఆవిడకి పుర్మాయించాను.

తిరిగొచ్చేసరికి కోటేశ్వరరావుతో బాటు కొండల్రావు కూడా ఉన్నాడక్కడ. నేను వాళ్ళని పలకరించి కూర్చునేసరికల్లా మా ఆవిడ వాళ్ళకినమస్కార ''ప్పాడిచి తోబాటు అసలు కారప్పొడి ఘట్టిం మినపట్లు చెరో రెండు తగల్నిచ్చింది.

''ఈరోజుల్లో మినపట్లు తింటున్నా మంటేసాహసోపేతమైనపనిచేస్తున్నట్టే లెక్క'' అన్నాడు కోటేశ్వరరావు. ''ఎలా అన్నాను!' అన్నట్టు కొండల్రావు మీదికి కళ్ళెగరేస్తూ.

''మీ అభిప్రాయం నా కర్థం గావట్లేదు!'' అని తెగేసి చెప్పాడు కొండల్రావు.

''ఏముంది? మినప్పప్పు ధర కేజీ తొమ్మిది రూపాయిలైంది!'' అన్నాడు కోటేశ్వర్రావు—అట్టుని పీలైనంతచిన్న ముక్కలుగావిరుచుకు తింటూ, కార ప్పొడి నంచుకు తింటూను. ''ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయాయండీ. ఎలా బతుకుతామో మనబోటి మధ్య తరగతి సంసార్లం'' అని వివరణ ఇచ్చాడు.


కొండల్రావు ఒప్పుకోలేదు. ''ధరలు పెరిగాయంటే పెరిగాయని ఒకరంటే అదే పనిగా అందరూ అంటున్నారుగాని, ధరలు అసలు పెరగలేదనే నా ఉద్దేశం!'' అని కొండల్రావు తీర్మానించాడు. ''పెరిగింది కేవలం డబ్బు చెలామణీ, అంకెలు, అంతే?'' అని తేల్చాడు.

కోటేశ్వరరావు ధాటికి ఈయన ఎలా తట్టుకుంటాడా అని ఆశ్చర్యంతో చూశా న్నేను.

కొండల్రావు మళ్ళీ అన్నాడు: ''బియ్యం అనే సరుకును మూలాధారంగా తీసుకోండి. అదే ఎందుకూ అంటే, అదే అందరికి ఎక్కువ అవసరం గనక 1951 లో బియ్యం ధర ఎంత ఉండే దంటారు? కేజీఅయిదణాలు. అంటే 31 పైసలే కదా! సరేనా! అప్పుడు హోటళ్లో భోజనం ధర ఎంత ఉండేది! ముప్పావలా. అంటే ఏమన్న మాట. ఒక భోజనం ఖరీదు ఒక కేజీ బియ్యం ధరకి రెండున్నర రెట్లు. అంతేగా ఇప్పుడు—1982 లో, కేజీ బియ్యం మూడూ యాభై. మరి భోజనం? అయిదు రూపాయలన్నర. అంటే? ఒకటిన్నర రెట్లే గదా. మరి ఆమాత్రం దానికి ధరలు పెరిగా యంటే పెరిగా యని పూరికే గోలెందుకో నాకు బోధ పడదు!''

''అది కాదు లెండి. ఇదంతా ఒక విష వలయం. జీతాలు పెరుగుతున్నాయని ధరలు, ధరలు పెరుగుతున్నాయని జీతాలు పెరుగుతూ పోతున్నాయి!'' అన్నాడు కోటేశ్వరరావు.

''జీతాలు మాత్రం ఎక్కడ పెరిగా యండీ? కొత్తగా ప్రభుత్వోద్యోగంలో చేరిన చిన్న గుమాస్తా సంగతి తీసుకోండి ఉదాహరణకి. 1951 లోకే వెడదాం మళ్ళీను. అప్పుడు అతని జీతం 80



రూపాయు లుండేది. అంటే, ఇందాక నే చెప్పిన 31 పైసల చొప్పున 258 కేజీల బియ్యం. మరి ఇప్పుడు? కొత్తగా ప్రభుత్వోద్యోగంలో చేరే చిన్న గుమాస్తా జీతం 480 రూపాయలు. అంటే కేజీ (ఇందాక నే చెప్పినట్టు) మూడు రూపాయల యాభై పైసల చొప్పున 137 కేజీల బియ్యమే వస్తున్నాయి. అంటే జీతాలు పెరిగినట్టా, తగ్గినట్టా మీరే చెప్పండి!'' అని సవాలు చేశాడు కొండల్రావు.

మినపట్ల మన్య ఈ సిగ పట్లేందుకని వూరుకున్నాడో, లేక వాదించడానికి పాయింటు లేక వూరుకున్నాడో కాని, ఆంతటి అపర వాల్మీకి అస్త్ర సన్యాసం చేసేశాడు.

వాళ్ళిద్దరూ నన్ను చెరో పనిమీదా బయటికి లాక్కెళ్ళి పోవడంతో ఆ పూటకి దుమ్ము దులపడం, పట్లు దులపడం కొనసాగలేదు. మా ఇంట్లో. తిరిగొచ్చేసరికి ఇద్దరు కొడుకులూ, ముద్దుగుమ్మాకూడా మొద్దు నిద్దర్లో ఉన్నారు.

భోజనం చేసి ఇవతలికి రాగానే మా ఆవిడ చల్లగా చెప్పింది—''ఆతనెవరో భైరవ మూర్తి గార్ట. 'భైరవి' పత్రిక సంపాదకుడూ, యజమానీ నట—పూళ్ళొ కొచ్చాడట. హోటల్ మేనకాలో రూమ్ నంబరు 420 లో ఉన్నాట్ట. వచ్చి కలవమన్నాడు'' అంటూను.

''అయ్యో, ఇంతసేపూ చెప్పావు కాదేం?'' అన్నాను.

''ఇంతసేపూ మీరు భోజనం చేస్తున్నారు కదా—మధ్యలోలేచి వెళతారా అని!''

''ఏడిశావ్‌లే. అతగాడు మనకి వంద రూపాయలు బాకీ. 'భైరవి' పత్రికలో నా దొక సంక్షిప్త నవల ప్రచురించాడు. దాని బాపతు పారితోషికం!'' అంటూ హడావుడిగా బట్ట లేసుకుని 'మేనక' వైపుకి ప్రయాణ మయ్యాను.

హోటల్ మేనకా— రూమ్ నంబరు 420. మధ్యాహ్నం ఒంటి గంటకల్లా కలకల్లాడుతూంది. భైరవమూర్తిగారు నలుగు రైదుగురు స్థానిక, అస్థానిక రచయితలతో కూర్చుని ఆన్‌లో ఉన్నాడు. ''రండి రండి. మాతో జాయినవండి'' అంటూ సాదరంగా ఆహ్వానించాడు.

''లేదండి. నా కది పడదు, క్షమించండి. మీ రొచ్చిన కబురు తెలిసి వూరికే మిమ్మల్ని చూసి పోదామని వచ్చాను!'' అన్నాను.

''సరే, మీ ఇష్టం. పడని వాళ్ళని పడగొట్టడం నా కస లిష్టం లేదు'' అని తన ధోరణిలో పడ్డారు భైరవమూర్తి గారు.

అరగంట గడిచింది. ''మరి నే వెళ్ళొస్తాను, మూర్తిగారూ'' అని లేచాను.

''మీ ఇష్టం. మా ఆతిథ్యం మాత్రం స్వీకరించారు కాదు.'' నవ్వుతూ నిందలాగా అన్నాడు భైరవమూర్తి. ''మీది ఒక కథ—అదే సంక్షిప్త నవల వేశాను, 'భైరవి'లో. పారితోషికం ఇవ్వాలికదాను. అదీకాక మీ దొక కథకూడా నా దగ్గర ప్రచురణ కుంది. అయితే మీకు తెలుసుగా, నేను రచయితలకి, చిత్రకారులకి, ఆఖరికి కార్టూనిస్టులకికూడా పారితోషికం ద్రవ్యరూపంలో కాకుండ ద్రవరూపంలో ఇవ్వడమే అలవాటు! మరి మీకు ఆ పద్ధతి ఇష్టం లేకపోయిందాయె!'' అని విచార పడ్డారు భైరవమూర్తిగారు. రూమ్ ద్వారం వరకు గోడ పట్టుకుని నడుస్తూ వచ్చి సాగనంపాడు నన్ను.

ఇంటి కొచ్చేసరికి రెండున్నరైంది.

మా రెండో వాడు ''లెక్కలు చెప్పండి, నాన్నా'' అంటూ వచ్చాడు. అదేదో కొత్తరకం పుస్తకట. అన్నీ చిక్కు లెక్కలేట దాంట్లో.

''ఒక మనిషి పన్నెండేళ్ళ వయస్సప్పుడు అయిదడుగుల ఎత్తున్నాడు. అదే మనిషి ఆరవికి ముప్పయ్యారేళ్ళ వయస్సప్పుడు ఎంత ఎత్తుంటాడు?''

''ఒక మనిషి చిట్ట చీకట్లో నడిస్తే గంటకి రెండు కిలోమీటర్లు, ఒక లాంతరు పట్టుకుంటే గంటకి మూడు కిలోమీటర్లు నడవ గలుగు తున్నాడు. అదే మనిషి అదే బాట మీద మూడు లాంతర్లు పట్టుకుని నడిస్తే గంటకి ఎంత దూరం వెళ్ళగలడు?''

ఇలాంటి లెక్కలతో కుస్తీ పడుతూ ఉండగానే సాయంకాలం అయిపోయింది.


'కోరమాండల్‌లో టిక్కెట్ దొరక లేదు, గురూగారూ'' అంటూ వచ్చాడు మిత్రుడు. అర్జంటు పనిట. రేపటికి కలకత్తాలో ఉండాలట. రైల్వేస్టేషన్ కెళ్ళాం.

అక్కడ నిష్టల కిష్టారావు హిస్టరీ అంతా విస్టరీ లేకండా అసిస్టెంటు స్టేషన్ మాస్టర్‌కి చెప్పగా, అష్ట కష్టాలూ పడైనా సరే, తుప్పు కోస్టులో వెళ్ళి పోవడమే బెస్టన్నాడు. అలా ఆదివార మంతా వేస్టయిపోయింది.

అయితే ఇదంతా మీకు చెప్పడం వల్ల ఈ ఎనిమిది నిమిషాల్లోనూ నా తలనొప్పి అంతా పోయింది.

ఎక్కడికి పోతేగు, మా కొచ్చింది అంటున్నారా? అలాగే కానివ్వండి. ఇందులో నా తప్పేమి లేదు, మరి. ★


# కళ్లు చెదరే తెల్లదనంకోసం పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల




తెల్ల బట్టలు కళ్ల మిరుమిట్లు గొలిపే తెలుపు తేవడమే కాదు—పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల మీ రంగు బట్టలు ఉతకడానికీ పనికి వస్తుంది.

వాడుకలో సౌకర్యం, లాభం తెచ్చే పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల - ప్రతి విషయాన్ని ప్రత్యేకంగా చూసే గృహిణుల తొలి ఎన్నిక అనాలి.

నిజమైన తెల్లదనానికి పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల.

**అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్**
రాణిపేట-642 403 తమిళనాడు.

Sista's-UPL-58-82 TE